శ్రీ నాగలింగేశ్వర శతకము

క్ర. సం. ౭౦౨

13663

శ్రీ రామలింగేశ్వర శతకము

గ్రంథకర్త:
పింజల సుబ్రహ్మణ్యం.

JUN 1925
MADRAS

శ్రీ సాంబశివాయనమః.

శ్రీ నాగలింగేశ్వర శతకము

బాలకవి
పింజల సుబ్రహ్మణ్య
విరచితము.

బ్రహ్మశ్రీ లేళ్ళ మల్లయ్య, కర్న వీరనాగయ్య
పంతులుగార్ల ధనసహాయముచే

బెజవాడ
వాణీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.
౧౯౨౫

సర్వస్వామ్యసంకలితము | రు 0-4-0.

సీ॥ వసుధాస్థలిని తేళ్ళ • వంశంబునం గన్న
వంశంబునం దుద్భ • వంబుఁ గాంచి
బాల్యమాదిగ సుహృ • ద్భావ మభ్యుదయమ్ముఁ
గను భంగి మిగుల వే • డ్కం జరించి
సహపాఠకత్వ ము • శాంతంబుఁ దనరార
నాంధ్రభావను బ్రీతి • నభ్యసించి
యతులిత ప్రేమ నీ • శతకంబు ముద్రింప
నగునట్టి ధనసహా • యంబొసఁగె

తే॥ గీ॥ యులగు నామిత్రులైన మ • ల్లయ్య, వీర
నాగయాఖ్యుల కంచితా • నందభోగ
భాగ్యములు, సుస్థిరాయురా • రోగ్యఫలము
లిచ్చి ప్రోచుత నాగలిం • గేశ్వరుండు.

పండితాభిప్రాయములు.

శ్రీ శివాయగురవేనమః.

ఈశతకము పింజల సుబ్రహ్మణ్యమను కవిచే రచింపఁబడినది కవి తన స్వగ్రామములో వేంచేసియుండు శ్రీ నాగలింగేశ్వర స్వామివారినే ప్రతిపద్యాంతమున సంబోధించి "నాగలింగేశ్వరా" యను నక్షరములు పద్యాంతమునం దిమడ్చ నవకాశముఁగల మత్తేభ శార్దూల విక్రీడిత వృత్తములతో శతకమును బూరించినాడు. శివపరాత్పరత్వనిరూపణార్థము పూర్వపురాణ గాథలనేకము లుదాహరణములుగాఁ గైకొనఁబడినవి. భక్తపోషణత్వాది శివగుణ ప్రాశస్త్య ప్రతిపాదనాదికమునందుపూర్వ చరిత్రములు దృష్టాంతముగా నొసఁగఁబడినవి. అచ్చటచ్చట భక్తిరసంబుట్టిపడునట్లు పద్యములు వ్రాయఁబడినవి. కవికిది ప్రథమప్రయత్నమగుటచేఁ గవితాశైలి నాతిసరళముగా నున్నను కవికిఁగల భక్తితత్పరతను జక్కఁగా వెలిబుచ్చుచున్నది. కవిత్వముగూడ చాలవరకు వృథాడంబర రహితమై విషయమాత్ర బోధకమై యున్నది, కొన్నిచోట్ల వ్యాజస్తుత్యాదులు సరసముగా వ్రాయఁబడినవి. ప్రథమప్రయత్నమునం దింతసహజ సరసత్వముతో నొప్పు నీకవితమున్ముందు శ్రీవాగ్దేవీ కృపాతిరేకముచే సత్వరాభివృద్ధిఁగాంచి యాద్యప్రబంధరచనకు తోడ్పడి భాషాపోషణీయై ప్రాజ్ఞలోకాదర పాత్రయగుఁగాత. ఏతత్కృతికర్తయగు శ్రీనాగలింగేశ్వర స్వామి కవి కాయురారోగ్యము లొసంగి రక్షించుఁగాత!

యింకొల్లు,
బాపట్ల తాలూకా

ఇట్లు,
ములుకుట్ల వీరరాఘవశాస్త్రి.

ఈ శ్రీనాగలింగేశ్వర శతకము శ్రీశివమహాత్మ్యము ననేకమార్గంబుల నుద్బోధించుచున్నయది. కవితా కన్యయు ననర్గళ మృదుమధుర పదవిన్యాస లలితయై. యథాసంఖ్య రూపకోత్ప్రేక్షా వ్యాజస్తుత్యాద్యర్థాలంకారమండన మండితయై, యనుప్రాసాది శబ్దాలంకృతిదుకూలవిలసితయై, యశ్లీలాది దోషగణ వివర్జితయై, మాధుర్యాది సగుణగణగణనీయయై, మత్తేభగామియై, శార్దూల విక్రీడిత న్యాసంగయై, యష్టోత్తర శతవిధ పద్యామోద కుసుమమాలాలంకృతోత్తమాంగశోభితయై, యాద్యశ్రీయుతయై, యవిరళశైవ భక్తిరసభరితయై, పునరావృత్తిరహిత శాశ్వత నిర్వాణ మార్గప్రదర్శినియై, సకల లోకారాధ్య శ్రీ నాగలింగేశ్వర వరకర గృహీతయై, తనరారు చున్నయది. మరియు,

శ్లో॥ గేయం గీతాగ్రంథ ఇవేదం
ధ్యాతుంపశుపతి రూపమజస్రం
పేయశ్శ్రోత్రపుటైశ్చసదర్థో
గంగాంభఃకణ తుల్యంశతకమ్

ఇత్యాకారణంబుననే యీపుస్తకంబు ప్రతిశివభాగవత శిఖామణికిని హస్తభూషణంబై కంఠాభరణంబై గృహదీపకంబై యుండుఁగాత.

ఇట్లు,
సుజన విధేయుఁడు,
నారపరాజు సీతారామశర్మ.

చీరాల,
11—5—25

విజ్ఞాపన.

సుధీమణులారా!

సకలభూతాంతర్యామియు, నవాఙ్మానస గోచరుండును, సృష్టిస్థితిలయ కారణుండును, భక్తమనోభీష్ట దాయకుండు నగు పరమేశ్వరునే దేనొక విధముగా నిరంతరమారాధించుట మానవుని ప్రధానవిధానమని తలంచి తన్మహామహునికి నాభక్తి విశ్వాసములను దెలియఁజేయు నుద్దేశముతో నీ శతకమును రచించి వినయపూర్వకముగా సమర్పించుకొనుచుంటిని.

భాషాపాండితియందును ఛందోవ్యాకరణాది లక్షణముల యందు నత్యల్పజ్ఞాన కలితయై తనరారు నీకవిత తమడెందముల కానందముఁ గలిగింపక పోవచ్చును. గాని కేవల భగవద్భక్తి ప్రాధాన్యమును వహించుటచేఁ దామిల్లరుఁ గరుణారసభరిత హృదయులరై తప్పక దీని నాదరింపఁ బ్రార్థితులు.

నాయందు దపారకృపారసమునింపి యీశతకము నామూలాగ్రముగాఁ బరిశోధించి యభిప్రాయముల నొసంగిన సంస్కృతాంధ్ర భాషాపారీణులును, సరసకవితా విశారదులు నగు బ్రహ్మశ్రీ ములుకుట్ల వీరరాఘవ శాస్త్రిగారికిని. బ్రహ్మశ్రీ నారపరాజు సీతారామ శర్మగారికిని నాకృతజ్ఞతాభివందనముల నర్పించుచున్నాఁడను.

దేవాంగపేట
చీరాలపోష్టు
గుంటూరుజిల్లా
ది. 16-5-25

విధేయుఁడు
బాలకవి, పింజల సుబ్రహ్మణ్యం.

సీ॥ అవనియూరాను వం • శామృతాంభోరాశి
జన్మించినట్టి తు • షారకరుఁడు
అనుపమాపత్కాల • మందేని గాత్రిక
వ్రతము వీడని సమం • చితయశుండు
రహిమీరఁగా నహోరాత్రముల్బర మేశు
ధ్యానించు శివభక్తి • తత్పరుండు
అనిశమ్ము నాదు వి • ద్యాభి వృద్ధికి మార్గ
ములను జూపెడు లస • త్పుణ్యశాలి

తే॥ గీ॥ యైన శ్రీనీలకంఠార్యు • నఖిలభక్త
జననిచయవర్యు, స్వాన్వయా • చారధుర్యు,
నమల చారిత్రు, నరుణాచ • లార్యపుత్రు,
నత్కృపాస్వాంతు, ధీమంతు, • సన్నుతింతు.

శా॥ శ్రీరామాధవ భర్గపాద జలజ
త్సేవాతి ధౌరేయులన్
ధీరోదారగుణప్రధానులను మ
ద్విద్యాగురూత్తంసులన్
గారుణ్యాత్ముల సచ్చరిత్రులను వే
డ్కన్ భావమం దెంతు సీ
తారామాహ్వయ వీరరాఘవుల వి
ద్వద్వర్యులన్నిత్యమున్

శ్రీసాంబశివాయనమః



నాగలింగేశ్వర శతకము.

శ్రీకారుణ్య గుణాకరా! త్రిభువన • క్షేమంకరా!
యాశ్రితానీకస్వాంతకబంధరుణ్మధుకరా!
నిర్వ్యాజహృద్యాభస్వరా! । శోకాద్రప్రకర • ప్ర
భేదనకరా! • శుభ్రాంశు మచ్ఛేఖరా! । కాకో
లాంచితకంధరా! వృషతురం • గా! నాగలింగేశ్వరా॥

మ॥ సకలార్తావనదక్ష! పన్నగ విరా • జద్వక్ష! సర్వామర
ప్రకరాధ్యక్ష! మనోజభంజక లస • త్ఫాలాక్ష! మౌనీంద్రపు
త్రకసంరక్ష! నిజాఖ్యమంత్రపఠన • ప్రత్యక్ష! సంస్తుత్య ని
త్యకృపావీక్ష! విపక్షశిక్ష! విషభ • క్షా! నాగలింగేశ్వరా॥

మ॥ రవికోటిప్రతిమాన తేజ! సుగుణా • లంకార విభ్రాజ! యా
ర్తవితానామరభూజ! శాబకమృగీ • రాజత్కరాంభోజ! శా
త్రవభూమీధ్రబిడౌజ! సంతతకృపా • ర్ద్రస్వాంతపంకేజ! ని
త్యవినీతాక్షసమాజ! భంజితమనో • జా! నాగలింగేశ్వరా॥

మ॥ అసమానప్రతిభావిశాల! కలుషా • భ్రానీకవాతూల! ప్రో
ల్లసదగ్న్యంబకఫాల! దుర్జనజగ • త్ప్రాణాహృతివ్యాళ! భ
క్తసమూహావనశీల! నిర్జరనదీ • కాంతామనోలోల! సా
రసమిత్రాత్మజకాల! పాణిధృతశూ • లా! నాగలింగేశ్వరా!

మ॥ పరమాహ్లాదకభావ! మానిజనస • ద్భక్తచ్ఛటాపోష! భా
స్వరకాష్ఠాంబరవేష! నిర్జరనమ • స్సంతోష! జీవావళీ
భరణాత్యంతమనీష! రాజితసుధాం • భస్సంభవోష్ణీష! ము
ష్కరకాంతారవిశోష! పన్నగవిభూ • షా! నాగలింగేశ్వరా॥

మ॥ అవివేకుండనటంచుభావమున ర • వ్వంతేని రోజింపకే
భువనోద్ధారక! యొక్కపద్యశతకంబుఁ బ్రాయఁగా నచిరేఁ
భవదక్షీణకృపాకటాక్షయుతశోం • భద్వీక్షణశ్రేణిన
త్కవితాధారనొసంగి ప్రోవవె మహా • త్మా! నాగలింగేశ్వరా॥

మ॥ అరయందొల్లిపరోపకారఘనదీ • ర్ఘాయత్తసుస్వాంతులై
కరమానందరసప్రదాయకములౌ • కావ్యాళినిర్మించియి
ద్ధరణిన్ శాశ్వతకీర్తులై వెలయువి • ద్యావంతుల్ సత్కవీ
శ్వరులం జిత్తమునం దలంతు జగదీ • శా నాగలింగేశ్వరా॥

శా॥ స్పర్ధాద్వేషగుణప్రకల్పితమనో • వ్యాపారులై భవ్యకా
వ్యార్థజ్ఞానములేక లోపములసం • ఖ్యన్ వ్యాప్తిఁగావించుచున్
వ్యర్థాలాపములాడు కాకవుల దు • ర్భావంబుమాయింపఁగాఁ
బ్రార్థింతున్ గిరిజాకళత్ర! స్మరజై • త్రా! నాగలింగేశ్వరా॥

మ॥ పరమేశా! భవదీయసత్కరుణచేఁ • బ్రాప్తించె నాకిమ్మహా
నరజన్మంబమితోత్తమంబగుచు, దీ • నన్నిన్ను సేవించుటే
పరధర్మంబని మన్మనఃపథమునన్ • భావించి నీసేవ ని
క్కరణిం జేయఁగడంగినాఁడను శుభాం • గా! నాగలింగేశ్వరా॥

మ॥ అతులాక్షీణమనీషులై, నిఖిలశ • బ్దార్థజ్ఞులై పెక్కులం
కృతులంగూర్చి మహాకవుల్ గృతులనెం • తే శ్లాఘ్యనిర్మింతు రే
నతిమూఢాత్ముఁడ నెద్దియుం దెలియ నా • యవ్యాజభక్తిన్నమ
స్కృతులన్ సంస్తుతులన్ రచింతు నిదె తం • డ్రీ! నాగలింగేశ్వరా॥

శా॥ ఓసర్వేశ్వర! యోసరీసృపధరా! • యోనిత్యశోభాకరా!
యోసత్యవ్రత! యోపవిత్రచరితా! • యోమాననంభావితా!
నీసేవామహిమంబు నాచెవులకు • న్నిండార బోధించి త్వ
ద్దాసత్వమ్ము నొసంగవే కృపమహాత్మా! నాగలింగేశ్వరా॥

మ॥ చతురంభోనిధులన్, నవగ్రహములన్ • శైలంబులన్, వృక్షసం
తతులన్, దారకలన్, సువర్ణనర పాతాళాది లోకంబులన్,
సతతంబు న్నివసించి యుందువు భవ • త్సామర్థ్యమా భారతీ
పతికేనిన్నినుతింపఁగ వశమె? శ • ర్వా! నాగలింగేశ్వరా॥

మ॥ జలజాతాసన మాధవాదినత రా • జత్పాదపంకేజ! నీ
విలసత్తేజమపారమౌ, మహిమ దుర్వేద్యంబు, భోగంబుదు
ర్లలితంబై తగు, త్వచ్చరిత్ర, ముసిగూఢం, బెల్లసంకల్పముల్
వెలయుం జెప్పనసాధ్యచిహ్నకములై • శ్రీనాగలింగేశ్వరా॥

మ॥ స్థిరసౌఖ్యప్రదమై, యఘౌఘహరమై • శ్రేయోనుసంధాయియై
పరమానంద యశోభివృద్ధికరమై • భ్రాంతిచ్ఛటాధ్వంసియై
యరవిందోదర కేశవాదిసుర భా • వ్యంబౌ భవన్నామమున్
నిరతంబున్ స్మరియింతు బ్రోవుమిలఁదండ్రీ! నాగలింగేశ్వరా॥

శా॥ అక్షీణప్రతిభాన్వితా! నిఖిల భ • క్తానీకముం బ్రేమమై
రక్షింపన్, ఖలులన్ దురాగ్రహులఁ గ్రూరవ్యాళసంకాశులన్
శిక్షింపన్, సతతమ్ము దీనజనరా • శిన్ సత్కృపాదృష్టితో
వీక్షింపన్, ఘనశక్తియుక్తుఁడవు నీ • వే, నాగలింగేశ్వరా॥

శా॥ దేవా! నీవుస్వయంప్రకాశుఁడవు నీ • దివ్యప్రకాశంబుచే
నే వేళన్ జగముల్వెలుంగునది లే • దే నంధకారావృతం
బై విశ్వంబు నిరర్థకంబగును, సూ • ర్యాదిగ్రహౌఘంబుఁదా
రావర్గంబుఁ బ్రభావిహీనమగు; భ • ర్గా! నాగలింగేశ్వరా॥

శా॥ నీయాజ్ఞం బరమేష్ఠి జీవసమితి•న్నిర్మించుఁ గంజాక్షుఁడున్
నీయాజ్ఞన్ జగమేలుచుండు •నభవా! నీరేజమిత్రాబ్జులున్
నీయాజ్ఞ౯ గతిరేబవళ్లు వెలుఁగుం • జేకూర్చు దర్శాంశముల్
నీయాజ్ఞన్ భువనత్రయంబు మెలఁగున్• శ్రీనాగలింగేశ్వరా॥

మ॥ అనఘా! ప్రాణితతిన్ సృజించి యుగముల్ పైనశ్రాంతమున్ బాల్యయౌ
వనకౌమారములున్ జరామరణముల్ నాంఘల్ భ్రమల్ దార్ఢ్యయ
మ్మనయమ్మున్ సుఖదుఃఖముల్ గలిమిలే• ముగ్గాచ్చి యూహించుచుం
గనులారందిలకించు చుండెదవు; భ•ర్గా నాగలింగేశ్వరా॥

మ॥ వనజాప్తాత్మజగర్వభంజనుఁడవై •బ్రహ్మాదివంద్యుండవై
మునిబృందార్చిత పాదపంకజుఁడవై • మోదంబుతో నంబ్రభ
క్తునకున్ లోబడి తీర్చుచుండు విలఁగో•ర్కుల్ నీచరిత్రంబు నే
మనివర్ణింతును తోఁచదయ్యె మది నీ • శా! నాగలింగేశ్వరా॥

శా॥ రక్షఃశ్రేణిదివౌకసవ్రజము సం • రంభంబు నిండారమం
ధక్ష్మోధ్రధర దండశూకముల ను•ద్యద్దుగ్ధవారాశిఁదా
మక్షీణప్రతిభన్ మధింపగరళం • బచ్చోటజన్మించెఁద
ద్రక్షార్థంబుభుజించితావిషము భ•ర్గా! నాగలింగేశ్వరా॥

శా॥ చండారాతిమదేభసింహా! శ్రితర • క్షాలోలధీరంహా! యు
ద్దండాకారత నేగుదెంచి మునిపు• త్రప్రాణముల్దీయుమా
ర్తాండాత్మోద్భవు ధిక్కరించి మదసం•రంభోద్ధతింగూల్చిమా
ర్కండేయుం జిరజీవిఁ జేసితివి భ • ర్గా! నాగలింగేశ్వరా॥

శా॥ అంభోజాక్షుఁడు వేయిపద్మములని•న్నర్చింపనుద్యుక్తుఁడై
యంభోజంబొకఁ డల్పమాటఁగని ని • త్యంబైనభక్తిన్ స్వనే
త్రాంభోజంబుఁ బెకల్పమెచ్చి కరుణ౯• కాయత్తచిత్తుండవై
గంభీరంబగు చక్రమిచ్చితివి భ • ర్గా! నాగలింగేశ్వరా॥

మ॥ అనయమ్ముం గన నవకోటిలింగములనం తాస్యాస క్తిం బూజించు రా
వణు ఖండింపంగ బ్రహ్మహత్యయను పాపంబొందం బ్రాప్తించు
మును దీనాననుండౌచు దాశరథి నీ మూర్తిం బ్రతిష్ఠింపనొ ర్టన
య్యనరక్షించితివాయఘంబుడిపి, దే వా! నాగలింగేశ్వరా॥

శా॥ పంచాస్యప్రముఖభవత్స్వరూపంబుం జెరుపన్ భావించి నీపైం బ్రసూ
నాంచద్బాణపరంపరల్గురియ నే త్రాగ్నిచ్ఛటం గాల్చియుం
జంచత్ప్రేమ రతీసతీమణిమహా సంతాపముం బాపంగాం
బంచప్రాణసమేతుజేసితివి శ ర్వా! నాగలింగేశ్వరా॥

శా॥ కాంతారాంతర సీమలందుం దపము న్గావించు శైలాత్మజా
న్వాంతా భీష్టమెఱింగి సత్కృపను దే హార్ధంబు నర్పించి య
స్వాంతానందముంగూర్చి గుంచితివి న మ్యాకాంతిని స్తంద్ర! యా
శాంతర్వాస్యవృతకీర్తిసాంద్ర! ధృతచం ద్రా! నాగలింగేశ్వరా॥

శా॥ నందీశ ధ్వజ! సుందరాంగ! భవదా జ్ఞత్వంబు భావింపసా
నందు న్నీపద పంకజాతముల చెం తన్నిల్పి నిత్యాధికా
నందాంభోనిధిం దేల్చినాండవు చిదానందస్వరూపా! భవా!
కందర్పాంతక! మాని హృద్వనజ భృంగా నాగలింగేశ్వరా॥

శా॥ బాణాభిఖ్యసురారి నాయకుండు సద్భక్తిన్ భవన్నామమున్
ధ్యానింపం గరుణామనంబున గృహ ద్వారంబుం బాలింపనీ
వే నిత్యంబును బంటవైతి వనని కేరీతి వర్ణింతు నెం
తేని న్నీదగు భక్తవత్సలతం దం ద్రీ! నాగలింగేశ్వరా॥

మ॥ ధరసూర్యేందులు వేదముల్హయములు వభూ ధ్రంబుంబయోరాశియుం
హరిశేషుండు రథంబుంజక్రములునా శ్వేఘంబు సూతుండునుం
దరబాణాసన మున్నిమంగ మురు బా ణంబు న్గుణంబై తగం
బురదైతేయుల సంహరించితివి శం భూ! నాగలింగేశ్వరా॥

మ॥ తనయుల్ నూర్వురు గాధినందనుని చేతం జావ దుఃఖాత్ముఁడౌ
మునినాథాత్ర్యవదేశమార్గమున స•మ్మోదంబు మీఱం దపం
బును వర్షాతపశీతలాదుల శ్రమం • బుల్గాంచుఁ గావింప నం
తని నీదర్శన మీప్సితంబు లిడలే • దా? నాగలింగేశ్వరా॥

మ॥ వరమాహేశ్వరుఁడౌ నగస్త్యముని తపో • వహ్ని న్విధాత్రాదిని
ర్జరులెల్ల న్వ్యాకులెంది నీదరికిఁ జే • రం దచ్ఛ్రమార్త భూతళం
కరమౌ తన్ముని కోర్కెదీర్ప మదిసం • కల్పించి కల్పించితి
స్థిరవాఃపూరితమౌ సువర్ణముఖినిన్ • శ్రీనాగలింగేశ్వరా॥

మ॥ అజుఁడౌ ముప్పదివేల నందనుల సం•హారంబుఁ గావించియా
ద్విజహత్యాకలుషావనిధ్రముల భే•దింప న్నినుం గూర్చి తా
నిజభక్తిం దపమాచరింప వెసనా • నీరేజభూపాతక
వ్రజముల్ బల్చి సుపుత్రుఁ గూర్చితివి శ•ర్వా! నాగలింగేశ్వరా॥

మ॥ అతులంబై తగుభక్తి తత్పరత దే•వాగారము ల్త్రంతుసం
తతిచే నల్లగ నాచెలంది నియమ•త్వంబుం బరీక్షించి త
ద్ధితముం గోరి యసాధ్యమౌ జననరా•హిత్యంబుఁ గల్పించి స
మ్మతి నాత్మైక్యమునర్చికొంటివి మహా•త్మా! నాగలింగేశ్వరా॥

శా॥ నిత్యంబు న్నినుఁ బూజసేయు ఫణిద•స్త్రశ్రేష్ఠము ల్గోరి తా
మత్యంతంబుఁ బరస్పరాగ్రహసమ•ద్యచ్ఛక్తిఁ బోరాడియా
ద్ధత్యంబుం గని ప్రాణముల్విడువ నీ • యుత్కీర్ణ తేజంబునన్
ప్రత్యక్షంబుగఁ జేర్పి మించితివి భీ•మా! నాగలింగేశ్వరా॥

శా॥ శర్వాణీప్రియ! శ్వేతగోపహయ! వి•శ్వస్తుత్య పాదద్వయా
గర్వోన్మత్త తదక్షుఁ డశ్యుఁడు నినుం•గాత్యాయనిం దూరుచున్
నిర్వర్తింపఁగఁ బూను నధ్వరము • దానిం బాపి తద్గర్వమున్
సర్వాన్వమ్ము నడంచినావు ఖలశి • క్షా! నాగలింగేశ్వరా॥

శా॥ భల్లాణావనినాథు దాననిరతిన్ • భావించి తత్కాంతయా
చల్లాంబా పరిభక్తికెంతయు భవ•త్స్వాంతంబునన్మెచ్చి సం
ధిల్లంజేసితి పావవిత్రులకు నెం•తే మోక్షసామ్రాజ్యముం
జెల్లున్ నిన్వినుతింప నెల్లరకుఁ దం•డ్రీ! నాగలింగేశ్వరా॥

మ॥ కరుణా మానస సూత్రవస్త్రములు లే•కన్ దీనులై వేడుత
త్పరసీజానన ముఖ్యనిర్జరులసం•తాపంబుఁ బాపన్భవ
ద్వరనేత్రంబుననుండి సర్వగుణయు•గ్వాశీశుఁడౌ నొక్క స
త్పురుషున్ దేవలునిన్ సృజించితివి శం•భూ! నాగలింగేశ్వరా॥

శా॥ ఆరీతిన్ సృజయించి "సూత్రతతివస్త్రౌఘంబుఁబద్మాక్షునా
భీరాజీవనితాంతతంతువుల వే•వేతెచ్చి నిర్మించి స
త్కారుణ్యంబున నిచ్చిసర్వ సుర•సంఘాతంబులం దన్పుమో
ధీరా" యంచుననుజ్ఞనిచ్చితివి శా•దే నాగలింగేశ్వరా॥

శా॥ అంతన్నీకరుణా కటాక్షములచే•నాతంతువుల్దెచ్చిసు
స్వాంతుండౌచు సునాభముఖ్యులమహా•తాపంబులం బాపియు
త్స్వాంతాలంకృత సూత్ర వస్త్రకరుఁడై•యద్దేవలాఖ్యుండువా
క్కాంతాదిస్తుతి పాత్రుఁడై వెలసె భ•ర్గా!నాగలింగేశ్వరా॥

శా॥ పాత్రాపాత్ర విచక్షణుఁడగుచు నా•భవ్యప్రభావుండు త
త్సూత్రవ్రాత వరాంబరావళులన•స్తోకామరాదిప్రజా
గాత్రంబుల్వెలసిల్లఁజేసెత్రిజగ•త్కల్యాణసంధాయియై
స్తోత్రంబుల్గనె దీనబంధు! గుణసిం•ధూ! నాగలింగేశ్వరా॥

శా॥ శక్రాదినుత! తన్మహామహుని నీ•స్వాంతంబునన్మెచ్చి ని
ర్వక్రప్రౌఢి నరాతివీరచయముం•భంజింపనుద్యన్మహా
చక్రంబున్ వృషభధ్వజంబిడితి వెం•చన్వ్యాఘ్ర దంష్ట్రాదిదు
ష్టక్రవ్యాదుల వాటిచేఁ దునిమెనీ•శా! నాగలింగేశ్వరా॥

మ॥ అవనీభారముఁ దీర్పఁగోరియనఁగ నంట్లాతంపు విద్యాధరా
ద్యవతారంబులఁ గాల్చిమానవసమూహజ్ఞానముం బాపి, భూ
ధవసత్కారములంది, నాస్తికులకుం దైవస్వరూపంబుఁ జూ
పివిశేషామల సద్యశంబుఁ గనె, మ త్స్వామీ నాగలింగేశ్వరా॥

శా॥ ఆవంశంబున నుద్భవించి వరవస్త్రానీకనిర్మాణ స
త్రావీణ్యంబు వహించిసూత్రకరులై స్వాధ్భక్తియుక్తాత్ములై
దేవా! భారతభూమి నెల్లెడలనీ దివ్యానుకంపాధ్యతన్
దేవాంగుల్దనరారుచుండిరి కప ర్దీ! నాగలింగేశ్వరా॥

మ॥ జలధిన్స్వామిగ ధారుణిం జలధిగా శైలంబునుంధూళిగా
నిల ధూళీలనమున్ ధరాధరముగా నెంతేని గావించు నీ
లలితాహీనమహత్త్వమి ట్టిదనిపల్కంగాఁ జతుర్వక్త్రుఁడున్
జలజాతాసనుఁడే నశక్తుఁడు మహేశా! నాగలింగేశ్వరా॥

మ॥ శివ! గౌరీధవ! యీప్రపంచముభవత్సృష్టంబు జీవాళిను
త్సవభావంబునఁ బెంచిత్రుంచుటయుఁ దావత్కర్తవ్యమౌఁగానఁగ
ర్తవునుంభర్తవు హర్తవీవయన నుద్యద్రీతి శోభిల్లుచుం
దువునీదౌ చరితంబు నేమని నుతింతు న్నాగలింగేశ్వరా॥

మ॥ పురుషుండంగన,నిర్ధనుండు ధనియున్ మూర్ఖుండువిద్వాంసుఁ
బరమత్యాగియులోభి, సజ్జనుఁడు దుర్వ్యాపారశీలుండు,నీ [దున్
వరనామంబు స్మరించినీదు కరుణాపాత్రత్వముం గాంచని
ర్ధరనెందేని స్వతంత్రులౌదురుమహాత్మా! నాగలింగేశ్వరా

శా॥ మానుల్ భూతదయాపరుల్ సుజనసన్మానార్హులున్,సత్యవా
చానైపుణ్యులు నిష్కళంకహృదయుల్ శాంతస్వభావుల్లస
జ్జ్ఞానానందమయుల్ వివేకమతులశ్రాంతంబుగు ర్తింత్రుదీ
వ్యన్నానాద్భుతమౌభవన్మహిమ, దేవా!నాగలింగేశ్వరా॥

మ॥ తిరునామంబును దాల్చినం, గరము బూదిన్మైనమర్దించినన్
వరకాషాయముఁ ధరించిన జగద్వంద్యా! భవన్నామసం
స్మరణాలోలుఁడుగానిమర్త్యునకు సంప్రాప్తించునే దివ్యమో
క్షరమాశ్లేష సుఖప్రమోదము, పరేశా! నాగలింగేశ్వరా॥

మ॥ జనదూష్యంబనునోప్పభూవరుని రాజ్యం, బింద్రియాళింజయిం
పనిమౌనీంద్రు తపంబు, నాథుఁడు తలంపం బోనిపద్మాక్షియౌ
వనమున్, నిశ్చలభక్తిని చరణసేవాహీనమౌ మర్త్యజీ
వనమున్, నిష్ఫలమౌ, దయాకలితభావా! నాగలింగేశ్వరా

మ॥ ధనవంతుల్ బహుపుత్రవంతులును విద్యావంతులున్ ధారుణీ
జనసంస్తుత్యులు సత్యశీలురును సత్సాహిత్యవంతుల్, భవ
ద్ఘనసంపత్కరమైన యంఘ్రిజలజద్వంద్వంబు నాప్రాగ్భవం
బున నత్యంతముఁ గొల్చియుందురు స్వయంభూ! నాగలింగేశ్వరా॥

శా॥ అక్షీణంబగు భక్తిసంకలితులై యశ్రాంతమున్ సత్తపో
దీక్షం బూని యనేక వత్సరములెంతే నిన్ను ధ్యానింపఁ బ్ర
త్యక్షంబై సనకాదిమౌనులను దివ్యంబైన చిద్రూపమున్
మోక్షశ్రీఁగను నట్లొనర్చితివి, శంభూ నాగలింగేశ్వరా॥

మ॥ నినుబూజింపనిహస్తముల్, భవహరా! నిన్గాంచలేనట్టిలో
చనముల్, నీకథ లాలకింపనిచెవుల్ శర్వా! భవన్నామకీ
ర్తనముం జేయని జిహ్వ, సంతతము నీదాస్యంబొనర్పంగఁజా
లని జన్మంబు నిరర్థకంబుగద భర్గా! నాగలింగేశ్వరా॥

మ॥ శుకవాహాంతక! యొక్కచోటనుమునీశుల్ నిన్ను ధ్యానింప, గా
యకులింకొక్కదెసన్ భవన్మహిమ లత్యంతంబుఁ గీర్తింప, వే
ల్పొకచో నిర్జరసంతతుల్ గొలువఁగా నుద్యత్ప్రభావంబుచే
నకలంకస్థితి నుందువయ్య, పరమాత్మా! నాగలింగేశ్వరా

మ॥ గరళంబున్ సుధభంగి సర్పముల ము • క్తాహారముల్మాడ్కి నా
కరిచర్మంబు దుకూలమట్లు రజత • గ్రావంబు గేహంబుగా
సరసాత్మా! మదినెంచి సంతతము బి • చ్చంబెత్తి జీవించునీ
చరితంబున్వినుతింపఁగావశమె? యీ • శా! నాగలింగేశ్వరా॥

శా॥ నిర్వ్యాజంబగు నీస్వభావము, భవ • న్నిస్తుల్యరాగాదికం
బుర్వ్యాకాశధరిత్రుద్గిరితరు • వ్యూహాటవీసాగరా
తర్వ్యాకీర్ణ సమానహీనవిల స • ద్భవ్యప్రభావ్యత్వమున్
దుర్వ్యాపారులెఱుంగఁజాలుదురె? యెం • దున్నాగలింగేశ్వరా॥

శా॥ శంకాతంకములెల్లఁ బోకడచి ని • శ్చాంచల్య చిత్తంబుతో
"నోంకారాయశివాయ తేనమ"యటం • చొక్కంతధ్యానించినం
బంకంబుల్ హరియించి, మోక్షరమణీ • ప్రాంచత్ప్రభాయుక్తప
ర్యంకంబందు సుఖింపఁ జేతువట. శ • ర్వా! నాగలింగేశ్వరా

శా॥ అన్నా! నీచరితంబులన్వినుచుమా • హాత్మ్యంబులాలించుచున్
నిన్నేభావమునందలంచుచు సదా • నీసేవఁగావించుచున్
సన్నిష్ఠాస్థితి నుండువారికి భవ • త్సాయుజ్య సారూప్యముల్
సాన్నిధ్యాది పదంబు లిత్తువట యీ • శా! నాగలింగేశ్వరా॥

శా॥ ధారాళంబుగ సర్వకాలము మదాం • ధత్వమ్ముచేఁ బెక్కుదు
ర్వారాఘంబుల నాచరించియును సం • భావించినన్నొక్కమా
రారాధించెదమానవాళిఁ గొనఁ బ్రా • ణాంతంబునం జెంతకుం
జేరంజాలరు కాలకింకరులు తం • డ్రీ! నాగలింగేశ్వరా॥

శా॥ దుర్మార్గుండను, దుశ్చరిత్రుఁడఁ గడున్ • దుష్టాత్ముఁడన్ బెక్కుదు
ష్కర్మల్ ప్రీతిని నాచరించినాఁడనవి మేడ్కన్ సైచియత్యంతహృ
న్నైర్మల్యంబొసఁగూర్చి నీమహిమ నీ • నామప్రభావంబునీ
మర్మంబుం దెలుపంగ వేఁడెదమహా • త్మా! నాగలింగేశ్వరా॥

శా॥ అజ్ఞానావృతమాన సాన్వితుఁడనై • యశ్రాంతముం దేవ! స
ర్వజ్ఞా! నీయుపకారసంతతులనే • భావింపలేనైతినా
యజ్ఞత్వమ్ము నడంచి నిత్యభవదీ • యానూనదివ్యత్వవి
జ్ఞానం దయసేయుమా సుగుణరా • శీ! నాగలింగేశ్వరా॥

శా॥ నీవే తల్లివి నీవె తండ్రివి భవా! • నిక్కంబుగా నాజ్ఞవున్
నీవే మిత్రుఁడవీవె సోదరుఁడవు • న్నీవే ప్రభువిన్ సర్వము
న్నీవే యంచు ననారతంబును మదిన్ • న్నే నమ్మియున్నాఁడనో
గ్రావాధీశ! మహేశ! ప్రోవఁదగు నిం • క న్నాగలింగేశ్వరా!

శా॥ అర్థాపేక్షమనంబునం దవులఁగా • నర్థానికై యెన్నియో
వ్యర్థోక్తు ల్వచియించినాఁడ నవి భా • వంబందు నూహింపకే
యర్థిన్ సత్కరుణామతిన్ • మహితవిద్యాశ్రీయుతుం జేయఁగాఁ
బ్రార్థింతున్ గిరిజాకళత్ర! స్మరజై • త్రా! నాగలింగేశ్వరా!

శా॥ ఆవృద్ధాడల దేహసంకలితమా • నాకల్మషంబెల్ల నిం
తో వాత్సల్యముఁ బూని నాకిడు గతిన్ • ఘోరాకృతిన్ మించిమ
ద్భావంబంటి చెలంగు దుర్గుణములం • బాపౌఘమున్ బాపి యో
దేవా! నన్బరిశుద్ధుఁ జేయుము మఘభే • దీ! నాగలింగేశ్వరా॥

శా॥ పక్షుల్ బిల్లల కెట్టి కష్టములు సం • ప్రాప్తించునో యంచిలం
బక్షద్వంద్వమునందు దాచి కరుణం • బాలించు చందాన నో
యక్షాధీశ్వరమిత్ర! నన్ను భవదీ • యానూన దివ్యత్కృపన్
రక్షింపందగు నీకుపుత్రుఁడనుఁనే • స్వా! నాగలింగేశ్వరా॥

శా॥ ఆపత్కాలమునం దవార్ణిశల న • త్యంతంబుగా మ్రొక్కి నీ
శ్రీపుంఁగోరుచు నా విపత్తు వడఁగింపన్ సౌఖ్యముల్ వొందుచుం
బాపాత్ముల్ నిను నప్పుఁడేని యుఁదలం • పంబోరు నీపందునం
గోపంబూనవు తేశమూని శ్రితబంధూ! నాగలింగేశ్వరా"

శా॥ బాల్యంబందు సుతుండు దన్ను మిగులం ♦ బాధించినం దండ్రిన
త్కల్యాణాభ్యుదయంబె మానసమునం ♦ గాంక్షించు నా రీతిఁ జా
పల్యంబూనుచు నిన్ను దూఱినను స ♦ ద్భక్తాళికిన్నివృగై
వల్గం బేమొనఁ గూర్చుచుందువట ♦ శర్వా! నాగలింగేశ్వరా॥

మ॥ పలురూపంబులఁ బుట్టుటల్ మడియుటల్ ♦ భావించి యీ దేహధా
రులకిట్లే విధియంచు సంతతము నా ♦ ర్యుల్ సెప్పఁగా విందు నే
ఫలమున్ లేదటు పుట్టగిట్టుటల నీ ♦ పాదాబ్జముల్ గొల్తు ని
శ్చలమోక్షంబిడి కావుమా ననుబరే ♦ శా! నాగలింగేశ్వరా॥

మ॥ అరయం బుద్బుదతుల్యమై, వివిధరో ♦ గావాలమై యస్థిపం
జరమై, రక్తపురీషమూ స యుతమై, ♦ చర్మావృతంబౌచు ని
ద్ధర నొప్పారెడు నీశరీరమన రో ♦ తం జెందుదుం గాన వే
తరణోపాయ మెఱుంగఁ దెల్పవె యనం ♦ తా! నాగలింగేశ్వరా॥

మ॥ అకలంకమ్ములు, జ్ఞానసాధనములు ♦ ద్యన్ముక్తిమార్గంబులున్
సకలాభీష్టదముల్ గుణోత్తమములౌ ♦ శాంతాదులం గూర్చి మా
మకజన్మంబతి సార్థకత్వము వహిం ♦ పంజూచి రక్షింపుమో
సకలాధీశ! యఘాఘనాశ! పరమే ♦ శా! నాగలింగేశ్వరా॥

మ॥ స్మరగర్వాంతక! శత్రులార్వురిలఁ గా ♦ మక్రోధముఖ్యుల్ భయం
కర వైవస్వతకింకరోపములు నం ♦ న్గాసిల్లఁ జేతుర్నిరం
తరముం దక్షులులన్ వధించుటకు ను ♦ ద్యజ్జ్ఞానఖడ్గంబు స
త్కరుణన్నాకు లభింపఁ జేయవె మహా ♦ త్మా! నాగలింగేశ్వరా॥

శా॥ ఫాలాక్షా! భవదీయసన్మహిమలన్ ♦ భక్తిం బ్రశంసింపుచున్
వాలాయమ్మగ నీదుకృత్యములనే ♦ భావింపుచున్ సర్వదా
నీలీలల్గొని [illegible]దుచున్ మనమునన్ ♦ నిన్నమ్మియున్నాఁడనన్
బాలన్మంచెదొ నీటముంచెదవొ శ ♦ ర్వా! నాగలింగేశ్వరా॥

శా॥ ప్రాణాంతంబున నీమహా మహిమసఁ • భావింపనీనామమున్
ధ్యానింపంగలశక్తి లేశముమదా • త్మన్నిల్చునో లేదొ శ
ర్వాణీనాయక! నేడె వేవిధులసం • భావింతు ధ్యానింతునీ
ప్రాణేశున్గడఁ జేర్చుకొమ్ము తుది శ • ర్వా! నాగలింగేశ్వరా॥

శా॥ ఎన్నెన్నో గతియించె నాపదలు మే • న్నెన్ని జేకూరెనా
సన్నాహంబిసుమంత లేకయె భవ • చ్ఛంచత్కృపాదృష్టిచే
నన్నా! తత్సరణిం దయామతి భవి • ష్యత్కాలమందేనియున్
నన్నుం బ్రోవఁగ నిన్ను వేడెద ననం • తా! నాగలింగేశ్వరా॥

మ॥ అనిశంబు న్భవదీయపాద యుగళం • బర్చింతు నీనామమున్
మనమందెల్లప్పుడున్ స్మరించెదను నీ • మాహాత్మ్యమే సంతతం
బును వర్ణింతుఁ బినాకపాణి! కరుణాం • భోరాశి! దీనావనా!
ఘనదాక్షిణ్యముఁ జూపి యేలఁదగు నిం • కన్నాగలింగేశ్వరా॥

మ॥ పలుచందంబుల రేబవళ్ళును భవ • ద్భవ్యప్రభావంబు మా
నులు విద్యాధరసిద్ధసాధ్యసుర సం • దోహంబులున్ సంస్తవం
బులఁ గావింప మహానినాదమున శం • భూ! యిట్టులాలింతువీ
విలస్పై నేనొనరించు సంస్తుతుల నెం • తే నాగలింగేశ్వరా॥

శా॥ నీకైంకర్యములాచరించెదు జనుల్ • నిత్యామయగ్రస్తులై
శోకాంభోనిధిమున్గియుందు రిల దు • ష్టుల్పాతకుల్ దుర్మదో
ద్రేకుల్ సమ్మద వార్ధిఁ దేలెదరు తం • డ్రీ! యీవిచిత్రంబు నీ
వే కల్పింతువొ యేమొ! యెన్నఁదరమా • నే నాగలింగేశ్వరా॥

మ॥ ధరణిం దీగకు గాయ భారమగునే? • తాఁగన్నపుత్రుండుదు
ష్చరితుండైనను వీడునే జననియా • చందంబునన్ సద్గుణా
కర ! నీపుత్రుఁడనైన నన్ను గరుణాం • గాంక్షించి రక్షింపకే
స్థిరకష్టంబుల పాలుజేయఁ దగునే? • శ్రీనాగలింగేశ్వరా॥

శా॥ పాథోరాశి గభీర! సంసరణదు • ష్పాథోనిధిన్ముంచి పె
క్కాధి వ్యాధిపరంపరల్గలుగన • త్యంతంబు చింతింప నన్
బాధింపం గతమేమి? నీకరుణ నా • పైఁ జూపరాదో శ్రితా
నాథాప్తుండవుగాదొ తెల్పవె యనం • తా! నాగలింగేశ్వరా॥

శా॥ పంతంబూనితివేల నీవిటు? భవ • త్పాదారవిందంబు ల
శ్రాంతంబున్ హృదయంబునన్నిలిపినీ • సాంగత్యముంగోరు నా
చింత న్మాన్పవెఁ శాపభూజముల వి • చ్ఛేదంబుగావింపవన్
సంతోషమ్ము నొసంగకం ద్రిజగదీ • శా! నాగలింగేశ్వరా॥

మ॥ తనయుల్ లేకయొకండు కుందు సుతులం • దాఁ బెంపలేకొక్కఁ డే
డ్చును వి త్తమ్మది లేకయొక్కఁడు దపిం • చున్ దానిఁ గాపాడలే
క నితాంత వ్యథనొందునొక్కఁడరయం • గా నేరికేనొక్కచిం
తనుగల్పించెదవేమి లాభమగు దీ • న న్నాగలింగేశ్వరా॥

మ॥ కదనామోదము మీరఁ దాల్లిశబరా • కారుండవై యుంటచే
మదియం దెంచుక నిర్దయత్వమపుడుం • బ్రాప్తించె వేవేగన
య్యాదినాపై బ్రసరింపఁ జేసితివి య • న్యాయంబుగాకున్నె? నీ
కిది ధర్మంబె? తలంచి చూడుమికఁ దం • డ్రీ! నాగలింగేశ్వరా॥

మ॥ త్రిపురాదిత్యరిపువ్రజంబుల మహా • ధీరుండవై త్రుంచుచో
నపుడా భోంకృతికర్ణరంధ్రములలో • నత్యంతముం దూరఁగాఁ
ద్రిపురారీ! బధిరుండవైతివని సం • దేహించెదన్ గానిచో
నిపుఁడీనాదు విలాపము ల్వినవదే • మీ? నాగలింగేశ్వరా॥

మ॥ నిరతంబున్ భవదీయనామమును ధ్యా • నింపంగ ధ్యానింపగన్
ధరణిన్ "నామదికిన్ శ్రమంబొదవెఁగా • నన్నిన్ను రక్షింపనా
తర మేకాదను" మూరకుందున నిం • తం బల్కవేలా? నిరు
త్తర మంగీకృత సూచకంబగు ననం • తా! నాగలింగేశ్వరా॥

శా॥ గ్రావాధీశసుతాధినేతవగుటన్ • గ్రావంబుఁ జేపట్టుటన్
గ్రావంబందు వసించుచుండుటను దగ్గ్రావంబుఁ బాలించుటన్
గ్రావత్వంబు వహించె నీమదియు శం • కన్యానఁగానేలవన్
ద్రోవన్నీతరమెట్టులౌనిక? స్వయం • భూ! నాగలింగేశ్వరా॥

మ॥ తినఁగన్ లోనముగట్ట వస్త్రమును మార్దింపంగగంధాదు లుం
డను గేహమ్ము ధరింప భూషణవితా • నమ్మొక్కటిగ్గాడవా
హనమున్ లేక దరిద్రతం జెలఁగునీ • వానన్ను సౌఖ్యంబులన్
మనుపంగల్గుట యెట్టి భ్రాంతియిదిసో • మా! నాగలింగేశ్వరా॥

శా॥ నీవేదిక్కని యన్యదైవముల నెం • తే భావమందెంచకన్
సేవంజేయక మిన్నకుంటిఁ గరుణా • చిత్తుండవై నుంతయుం
ద్రోవంగానసమర్థతం దెలిపితీ • వున్, దిక్కులేదింక నో
దేవా! "రెంటికిఁ జెడ్డరేవడని" యై • తిన్నాగలింగేశ్వరా॥

శా॥ అప్పా! యెంగిలిమాంసఖండములకై • యాసించియాబోయక
న్నప్పుండిప్పులఁ బెట్టినాడవిలనె • న్నన్నీవుగావించు పెం
దప్పుల్గాడ ననేకముల్గలుగుఁ జి • త్తంబందు నిత్యంబు నా
తప్పుల్ మాత్రమె యెంచ నేటికి? మహా • త్మా! నాగలింగేశ్వరా॥

మ॥ చిరకాలంబు నొకర్తె నూరువుపయిన్ • శీర్షంబునందొక్కతెం
బరివేష్టింపఁగఁజేసి లోకములఁద • ద్భార్యాద్వయాజ్ఞాగతిం
బరిపాలించు స్వతంత్రహీనుఁడవునీ • ప్రార్థింపఁగా నేల నా
తరుణీద్వంద్వము నే నుతింపఁదగు నిం • తన్ నాగలింగేశ్వరా॥

మ॥ మదినొక్కింత దయారసంబొదవినన్ • మారాంతకా! కంఠసీ
మఁదిరంగై తనరారు క్ష్వేళము హరిం • పన్ సాగెనద్దానినిన్
సదయాత్ముండవటన్న నామమును నీ • స్సారంబుఁగావించెనిం
కెదినన్ ద్రోవఁగ నీకు సాధనము దం • డీ! నాగలింగేశ్వరా॥

మ॥ నినునేనిందయొనర్చినాఁడనని తం • డ్రీ! నీదు చిత్తంబునం
గినుకంబూనకఁబుత్రవత్సలతనుం • గీల్కొల్పి రక్షింపఁగా
వినుతింతున్గిరిజామనోరమణ! యు • ర్వీభృన్మహా కార్ముకా
ధననాథప్రియమిత్ర! భావభవశ • త్రూ! నాగలింగేశ్వరా॥

మ॥ మరుదాహారలసత్కలాప! కనక • క్ష్మాభృన్మహాచాప! సం
స్మరణీయానుపమప్రతాప! చతురా • మ్నాయాంతగోద్దీప! సుం
దరవిభ్రాజితరూప! వీతనిఖిలా • ర్తవ్యూహసంతాప! నీ
వరకారుణ్యముఁజూపి ప్రోవుమగచా • పా! నాగలింగేశ్వరా॥

శా॥ ఆపద్బాంధవ! దీనరక్షక! జగ • ద్వ్యాప్తప్రభాసంయుతా!
పాపారణ్యదవానలా! నిఖిలసం • పద్వ్రాత సంధాయకా!
నీపాదాశ్రయుఁడన్విపన్నుఁడ భవ • న్నిర్వ్యాజకారుణ్యముం
నాపై నింపవె నన్నుఁ బ్రోవవె యనం • తా! నాగలింగేశ్వరా॥

శా॥ భర్గా! నాసుకృతంబుదుష్కృతముసం • భావించియంతంబునన్
స్వర్గంబో నరకంబొ చూపినఁగనం • జాలన్ భవత్పాద సం
సర్గంబేయొనఁగూర్ప వేఁడెదఁగృపా • స్వాంతా! మనోజాంతకా!
గర్గాదిస్తుతసత్ప్రభావ! ధవళాం • గా • నాగలింగేశ్వరా॥

మ॥ అనఘా! నిన్వినుతించి సత్కవులు ది • వ్యంబైన నీరూపముం
గనఁగాసాధనమైనశబ్దచయముం • గల్పించినారీవె! యే
మనిచెప్పందగు నీకృపారసము నీ • యత్యంతవాత్సల్యమున్
గనదంభోధినిషంగ! ధారుణిశతాం • గా! నాగలింగేశ్వరా॥

శా॥ పత్రంబో సుమమో ఫలంబొ జలమో • భక్తిన్ సమర్పించుచుం
బాత్రత్వమ్ము వహింత్రు నీకృపకు సద్భక్తాగ్రగణ్యుల్ గొందరేఁ
జిత్రంబైన భవచ్చరిత్రము వెసన్ • సృష్టించి యర్పింతు నీ
ధాత్రింబద్యసుమాత్మకంబుగ మహా • త్మా! నాగలింగేశ్వరా॥

మ॥ నినునీభక్తులఁగొందరిమ్మహిఁపయి • న్నిదింతురెందేని నిన్
గననీనామమువిన్నఁ బాపమని సం • కల్పింతు రాదిత్యనం
దనుఁడాదుష్టుల ఘోరపావకశిఖా • దందహ్యమానాత్ములై
యనిశంబున్విలపింపఁజేయఁడె? మహే • శా! నాగలింగేశ్వరా॥

మ॥ ద్రుహిణాదిస్తుత! నాదిమోవఁగలసం • గున్ లేక వెల్గొందునీ
బహిరంతస్స్థిత దివ్యతేజమును సం • భావింతు నిత్యంబను
గ్రహసంపత్తినొసంగి నీపరమభ • క్తశ్రేణిలోఁజేర్చిన
న్నిహమందుంబరమందుఁబ్రోవవె • పినాకీ! నాగలింగేశ్వరా॥

మ॥ అమితంబై భవదీయమై తనరుసే • వాసక్తి, నీనామమం
త్రమునిత్యమ్ముఁ బఠించుశక్తి! భువనాం • తర్వ్యాప్త జీవప్రతా
నముపై నత్యనురక్తి, సర్వసారమా • న్యంబౌభవత్పాదయు
గ్మము నందంచితభక్తి, ముక్తినిడుభ • ర్గా! నాగలింగేశ్వరా॥

మ॥ భువనాధార! మదీయపాప వితతిం • బోకార్చి, సౌభాగ్య స
న్నివహంబుంగడుజేర్చి, వాంఛితములం • జేకూర్చి, ధాత్రింబువ
ర్భవకర్మంబును దీర్చి సంతతము నీ • పాదాబ్జ సందర్శనో
త్సవసంయుక్తునిగానొనర్పుము మహే • శా! నాగలింగేశ్వరా

శా॥ "వందేదీన జనావనం నిఖిలపా • పవ్రాతవిచ్ఛేదకం
వందేహైమవతీకళత్ర" మనిసం • భావింతుఁజిత్తంబునన్
సందేహంబదియేల? తావకపదా • బ్జాతంబులం జూపియా
నందాంభోనిధిఁ దేల్పవేడెద ననం • తా! నాగలింగేశ్వరా॥

శా॥ "మహాసీంద్ర ప్రణుతాయ సర్వసురస • మ్మాన్యప్రభావాయ సు
జ్ఞానానందమయాయ సంతతకృపా • స్వాంతాయ శైలేంద్రక
న్యానాథాయ నమోఽస్తుతే" యనుచుని • న్నర్చింతుమాత్ప్రదం
తాసీరూపముఁజూపి యేలుముమహా • త్మా నాగలింగేశ్వరా॥

మ॥ శిరమందభ్రనదీవిధుల్, దొడవయిన్ • శ్రీశైలరాట్కన్య, కం
ధరమందున్గరళంబు, వక్షమున నుం • ద్యద్వాయుభుఙ్మాలికల్
కరయుగ్మానఁగపాల శూలములు సె • ల్వారంగఁ బ్రత్యక్షమై
యురు కారుణ్యముఁ జూపి కావవె, దయా • భూ! నాగలింగేశ్వరా॥

శా॥ స్మేరాంకూరముఖంబుతో, ఘనకృపా • శ్రీనొప్పు దృక్పాళితో
హీరచ్ఛాయను మించు దేహరుచితో • నింపార వెల్గొందుచున్
గోరాడ్వాహన మెక్కి భక్తగణము • ఖ్యుల్గొల్వఁ గన్పట్టుమా
గౌరీహృద్వనజాతభృంగ! భవభం • గా! నాగలింగేశ్వరా॥

శా॥ రుద్రా! పింజలవంశసంభవుఁడనా • రూఢిన్నినుంగొల్చునా
భద్రయ్యాఖ్యతనూభవాగ్రజుఁడసు • బ్రహ్మణ్యుఁడన్ నీదు చం
చద్రూపంబుఁ గృపాకటాక్షములఁ గాం • చంగోరియుప్పొంతు ని
ర్నిద్రప్రేమను దీనిఁ గైకొనవె తండ్రీ! • నాగలింగేశ్వరా॥

మ॥ కనకాద్రిప్రతిమానధీర! విలస • త్కంజాతకోటీర! స
జ్జనహృత్పంజరకీర! దుర్జనమహా • సంఘాతసంహార! రౌ
వ్యనగేంద్రాగ్రవిహార! స్వామలయశో • భాసన్నిభాకారది
వ్యనదీజార! ఫణీంద్రహార! సువిచా • రా! నాగలింగేశ్వరా॥

మ॥ జలజాతాంబకజైత్ర! మౌనినుత స • చ్చారిత్ర! దుష్టాటవీ
జ్వలితోద్యద్ఘన వీతిహోత్ర! సుకవీ • శస్తోత్రసత్పాత్ర! ప్రో
జ్జ్వలశుభ్రద్యుతిగాత్ర! ఫాలతలరా • జత్సర్వభుఙ్నేత్ర! మో
హాలతాఘోరలవిత్ర! యక్షపతి మి • త్రా! నాగలింగేశ్వరా!

మ॥ సురసంభావిత నామధేయ! గుణసం • స్తోత్రప్రియామ్నాయకి
న్నరవిద్యాధర గేయ! సర్వజనబృం • దస్వాంతసుధ్యేయ! శ్రీ
కరభక్తాఘవిధేయ! సప్తయుగలో • కవ్యాహదుర్జ్ఞేయ! ని
ష్ఠురిపుప్రచ్ఛిదుపాయ! యోగిగణనీ • యా! నాగలింగేశ్వరా॥

శా॥ గంగాద్వీపవతీ భుజంగ! గిరిరాట్కన్యార్పితార్ధాంగ! హే
మాంగేంద్రాదినుతాంగ! భక్తజనచిత్తాంభోజసారంగ! మా
తంగాదిత్య విపక్షభంగ! నిరతోద్యత్సత్కృపాపాంగ! సా
రంగాంకాంకవరాంగ! సాగరనిషంగా! నాగలింగేశ్వరా॥

శా॥ దేవా! మంగళ మాశ్రితావనగుణోద్రిక్తస్వభావా! విష
గ్రీవా! నిత్యచరాచరాత్మకజగద్ధ్యేయప్రభావా! ధృత
గ్రావా! సత్కరుణాన్వితేక్షణకర సా్రవా! మహాదేవ! శ్రీ
దేవాంగాఖ్యపురీశ! శంకర! కపర్దీ! నాగలింగేశ్వరా॥

శ్రీగంగాభ్రమరాంబాసమేత

శ్రీనాగలింగేశ్వరార్పణమస్తు

సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

13663